
డియర్ షాడో
మధుబాబు

# డియర్ షాడో

రచన

మధుబాబు

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by -*

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# డియర్ షాడో

సిగార్ పొగను గుప్పు గుప్పున వదులుతూ, టేబిల్ మీద వున్న ఇంటర్ కామ్ స్విచ్‌ని ప్రెస్ చేశారు కులకర్ణి.

వెంటనే వినిపించవలసిన సులోచన కంఠం, పది క్షణాలు గడిచిపోయిన తరువాత కూడా వినిపించకపోయే సరికి, ముంచుకు వచ్చేసింది ఆయనకు విపరీతమైన కోపం.

పెదవుల మధ్యన వున్న సిగార్‌ని తీసి, ఆ గది మూలనవున్న డస్ట్‌బిన్‌లోకి విసిరికొట్టారు. విసురుగా కుషన్ ఛైర్లో నుంచి లేవబోతుండగా, ఆ గది తలుపుల్ని ఓరగా తెరిచి లోపలికి తొంగి చూసింది బెట్టీ.

సి.ఐ.బి. సెంట్రల్ కమ్యూనికేషన్స్ సిస్టమ్స్ లో రిసెప్షనిస్టుగా వర్క్ చేస్తూ వుండవలసిన ఆ యంగ్ లేడీ, తన ఎదుటికి రావటంతో మరింత అధికమైపోయింది కులకర్ణిగారి కోపం.

"వాట్ ది హెల్ యువ్వార్ డూయింగ్ హియర్?" కనుబొమల మధ్యలో నుంచి క్రూరాతి క్రూరంగా చూస్తూ ప్రశ్నించారు. గిరుక్కున వెను తిరిగి తన స్థానంలోకి తను పారిపోతే బాగుండునని వెంటనే అనిపించింది కాబోలు, తనకు తెలియకుండానే ఒక అడుగు వెనక్కి వేసింది బెట్టీ.

"నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా బొమ్మలా నిలబడతావేమిటి? నువ్వు ఎందుకు వచ్చావ్ యిక్కడికి?" ఆలస్యాన్ని భరించలేకపోతున్నట్లు మరోసారి గట్టిగా అరవబోయి, ఆఖరి క్షణంలో తనను తాను కంట్రోల్ చేసుకున్నారు కులకర్ణి.

ఆ మాటలు తన నోటినుండి వెలువడిన మరుక్షణం నిజంగానే ఆమె వెనక్కి పారిపోతుందని అర్థం అవటమే అందుకు కారణం

"సులోచన ఏమయింది బెట్టీ? ఎక్కడికయినా వెళుతూ, నిన్ను తన డ్యూటీ చేయమని రిక్వెస్ట్ చేసి వెళ్ళిందా?" కంఠాన్ని సాధ్యమైనంత మృదువుగా మార్చుకుంటూ అడిగారాయన.

గుండెల మీదినించి కొండంత బరువు దిగిపోయినట్లు తేలికగా నిట్టూరుస్తూ గబగబా తల వూపింది బెట్టీ.

"తలనొప్పిగా వున్నదని చెప్పి, మెడికల్ సెక్షన్ దగ్గిరికి వెళ్ళింది సర్... పది నిముషాల్లో వచ్చేస్తానని అన్నది..." జారిపోయిన ధైర్యాన్ని కూడగట్టుకుంటూ అస్పష్టంగా చెప్పింది.

ఎటువంటి ఎడవర్స్ కండిషన్స్‌లో నైనా మరమనిషి మాదిరి అలుపు సొలుపు లేకుండా పని చేసే ఐరన్ లేడీ ఆ సులోచన.... ఆఫ్టరాల్ తలనొప్పికి భయపడి మెడికల్ సెక్షన్ దగ్గిరికి పోవటమా?

"ఐ డోన్ట్ బిలీవ్ దట్ అట్టర్ నాన్సెన్స్..." కొంచెంగా కూడా ఆలోచించకుండా తన మనస్సులోని మాటల్ని యధాతధంగా బయట పెట్టేశారాయన.

విపరీతమైన భయంతో తెల్లటి బెట్టీ ముఖం మరింత వైట్ గా మారిపోయింది. “ నిజంగానే చెపుతున్నాను సర్... మెడికల్ సెక్షన్ దగ్గరికి వెళ్ళింది సులోచన... పదే పది నిముషాల్లో తిరిగి వచ్చేస్తానని చెప్పింది....” కంఠంలోని వణుకును కప్పి పెట్టుకోవటానికి విఫలప్రయత్నం చేస్తూ ఆయన్ని కన్విన్స్ చేయటానికి చూసింది.

"ఆల్ రైట్... యుకెన్ గోటు యువర్ ప్లేస్... నీ స్థానంలోకి నువ్వు వెళ్ళిపోవచ్చు.... సులోచన తిరిగి వచ్చేవరకూ నేను ఎడ్జెస్ట్ అవుతాను” అంటూ ఆమెను వెళ్ళిపొమ్మని ఆర్డర్ ఇచ్చారు కులకర్ణి.

అనుమానంగా చూస్తూ వెనుతిరిగింది బెట్టీ. అక్కడి నుంచి సూటిగా మెడికల్ సెక్షన్ దగ్గరికిపోయి సులోచనను హెచ్చరించాలనే కోరికతో అటు కేసి బయలుదేరింది. పది అడుగులు కూడా వేయకముందే ఆమెను క్రాస్ చేశారు కులకర్ణి.

"నీ స్థానంలోకి నిన్ను వెళ్ళిపొమ్మని చెప్పానా లేదా?” కనులు ఎర్రచేస్తూ సీరియస్‌గా అడిగారు.

ఆ ప్రశ్నకు సమాధానం మాటల్లో చెప్పలేదు బెట్టీ. చేతుల్లో చూపించింది. పరుగుపందెంలో పాల్గొంటున్నట్లు అతి వేగంగా కమ్యూనికేషన్స్ ఎన్‌క్లోజర్ వైపు వెళ్ళిపోయింది.

సి.ఐ.బి. హెడ్ క్వార్టర్స్ నాలుగో అంతస్థులో వుంటుంది మెడికల్ సెక్షన్. తెల్లటి యూనిఫాం ధరించిన గార్డులతో, మెడికల్ అటెండెంట్స్‌తో, ఎప్పుడు చూసినా బిజీగా వున్నట్లు అగుపిస్తూ వుంటుంది.

రకరకాల మందు సీసాలు, రంగు రంగుల టేబిలెట్ బాక్సులతో నిండివున్న స్టోర్ రూమ్ వంటి విశాలమైన హాల్లో చిన్న వేదిక వంటి ఒక చెక్క బల్ల మీద నిలబడి సీరియస్‌గా మాట్లాడుతోంది సులోచన.

తలనొప్పి, వళ్ళు నొప్పులు మొదలైన చిన్న చిన్న ఎయిల్‌మెంట్స్ పేర్లు చెప్పి ఒకరి తరువాత ఒకరుగా ఆ హాల్లోకి వచ్చి వున్నారు సి.ఐ.బి.లో వున్న అన్ని రకాల డిపార్ట్‌మెంట్స్‌కీ చెందిన సెక్షన్ హెడ్స్.

లిటిల్ టామీ వంటి భయంకరమైన ప్రేలుడు పదార్థాల దగ్గర్నించి రకరకాల మేకప్ సామాగ్రి వరకూ తయారు చేసిన స్పెషల్ ఎఫెక్ట్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ ఆరుణాచలం, అతని అసిస్టెంట్స్ అందరూ వున్నారు వారిలో.... ఇన్ఫర్మేషన్ సెక్షన్‌కి సంబంధించినవారు, సెక్యూరిటీ స్టాఫ్ లోని వారు, విదేశీ వ్యవహారాలను ఓ కంట కనిపెట్టి వుండేవారు, స్వదేశంలో జరిగే నేరాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్స్‌కి ఎక్కించి ఇన్ఫర్మేషన్‌ని గేదర్ చేస్తూ వుండేవారు... అందరూ శిలా విగ్రహాల్లా నిలబడి సులోచన మాటల్ని శ్రద్ధగా ఆలకిస్తున్నారు.

ఎలివేటర్‌లోనుంచి ఇవతలకి వచ్చిన బాస్‌ని చూసే సరికి సంభ్రమాశ్చర్యాలతో శిలా విగ్రహాల మాదిరి బిగుసుకు పోయారు ఆ హాలు ఎంట్రన్స్ దగ్గర నిలబడి వున్న ఇద్దరు గార్డులు.

కనుబొమల్లోనుంచి సూటిగా చూసి వారి నోళ్ళను మూయించారు కులకర్ణి. లోపలి వారిని హెచ్చరించకుండా అడ్డుకున్నారు. కోటు జేబులోనుంచి ఫ్రష్ సిగార్‌ని బయటికి తీస్తూ, ఆ హాలుకు కొంచెం ఇవతలగావున్న ఒక గోడవైపు చేయి వూపారు.

సెంట్రల్ కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి సంకేతాలను, మెస్సేజిలను అక్కడికి చేరవేసే వైర్స్ అన్నీ ఆ గోడ దగ్గిర కనిపిస్తాయి.

"వాల్యూమ్ తగ్గించండి... బయటినుంచి వచ్చే వార్నింగ్స్ ఏవీ లోపలికి వినిపించకూడదు..." సిగార్ లైటర్‌ని కూడా బయటికి తీసి చేతిలో పట్టుకుంటూ ఆర్డర్స్ యిచ్చారు.

రోబోట్ మాదిరి కదిలాడు ఒక గార్డు ఆ గోడ దగ్గిరికి పోయి, అక్కడవున్న మీటలను స్విచ్‌లను అటూ ఇటూ తిప్పి ఆయన చెప్పినట్లు చేశాడు.

పరుగులాంటి నడకతో తన స్థానంలోకి తను వెళ్ళి పోయిన బెట్టీ, చేతులు ముడుచుకు కూర్చోదని కులకర్ణి గారికి తెలుసు.

ఆయన ఊహించినట్లే అరక్షణం తరువాత ఆ గోడ మీదే బిగించివున్న ఒక చిన్న స్పీకర్ లోనుంచి అర్జంటుగా వినవచ్చింది ఆమె కంఠం.

" మెడికల్ సెక్షన్‌లోని వారందరికీ చిన్న విజ్ఞప్తి.... మీ చుట్టూ వున్న పరిసరాలను ఒకసారి గమనించుకోండి.... ఏమరిపాటుగా వుంటే పెనాల్టీ పే చేయవలసి వస్తుంది... వెంటనే ఒకసారి మీ పరిసరాలను చెక్ చేసుకోండి...."

చెప్పీ చెప్పకుండా ఆమె తన రాకను గురించి అక్కడి వారిని హెచ్చరిస్తోందని గ్రహించి తనలో తను నవ్వుకుంటూ, చేతిలోని లైటర్‌తో సిగార్‌ని వెలిగించుకోబోయారు కులకర్ణి.

వెంటనే ఒక అడుగు ముందుకు వేసి స్టిఫ్‌గా శాల్యూట్ చేశాడు అంతవరకూ మౌనంగా నిలబడివున్న రెండో గార్డ్.

" మెడిసిన్స్ వాసనలు తప్ప మరో విధమైన స్మెల్ ఏదీ ఈ ఎన్‌క్లోజర్‌లో కనిపించదు సర్.... మీరు సిగార్‌ని వెలిగించిన మరుక్షణం మీ గురించి లోపల వున్న వారందరికీ తెలిసిపోతుంది..." అంటూ హెచ్చరించాడు.

ఆ విషయాన్ని ముందుగానే గమనించ లేకపోయినందుకు ఇబ్బందిగా ఫీల్ అవలేదు కులకర్ణిగారు.

" అవసరమైన విషయాల్లో తప్ప, అనవసరమైన సంగతుల్లో మీ తెలివితేటలు చాలా అధికంగా కనిపిస్తాయి... నోరు మూసుకుని నీ పని నువ్వు చూసుకో... గుర్రుగా అంటూ సిగార్‌ని వెలిగించుకొని రెండు అడుగులు ముందుకు వేశారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=453**